
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 5 డిసెంబర్ 2023
5
అన్నమయ్య



కలెక్టర్‌తో జనన, మరణ రిజిస్ట్రేషన్ డైరెక్టర్ భేటీ

ప్రజాశక్తి-రాయచోటి

రాష్ట్ర జనన, మరణ రిజిస్ట్రేషన్ డైరెక్టర్ బాల కిరణ్ సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ గిరీషను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీష, జనన, మరణ సివిల్ రిజిస్ట్రేషన్ డైరెక్టర్ బాల కిరణ్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ జిల్లాకు సంబంధించి పలు అంశాలపై చర్చించుకున్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ కె.కొండయ్య, డిసిహెచ్ఎస్ డేవిడ్ సుకుమార్, డిపిఎంఒ రియాజ్, వైద్యశాఖ జిల్లా గణాంక అధికారి ఓబులరెడ్డి పాల్గొన్నారు.



కలెక్టర్‌తో మాట్లాడుతున్న బాలకిరణ్

పకడ్బందీగా 'మిచౌంగ్' సహాయక చర్యలు

- అధికారుల సమావేశంలో కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

మిచౌంగ్ తుపాన్‌ను ఎదుర్కొనేందుకు జిల్లాలో పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సిఎం ఆదేశాల మేరకు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని కలెక్టర్ గిరీష అధికారులను ఆదేశించారు. బంగాళా ఖాతంలో అల్పపీడన ద్రోణితో ఏర్పడిన మిచౌంగ్ తుపాను ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా కురువనున్న వర్షాలపై సోమవారం అన్ని జిల్లా కలెక్టర్లు, ఎస్‌పిలతో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన సహాయక చర్యలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా గిరీష మాట్లాడుతూ వర్ష ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైన అన్ని సహాయక చర్యలను వేగవంతం చేయాలన్నారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. సహాయక శిబిరాల్లో ఆహారం, తాగునీరు, మందుల సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పొలాలు, కళ్లాల్లో ఉన్న ధాన్యం తడిసిపోకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించి, ఆరబోసిన ధాన్యాన్ని తడిసిపోకుండా వెంటనే మిల్లులు లేదా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. బలమైన ఈదురు గాలులు, భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలియజేసినందున అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. జల వనరుల శాఖ సదా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాజెక్టుల పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. భారీ వర్షాలు, ఈదురు గాలులతో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలు, లైన్లను పునరుద్ధించేందుకు విద్యుత్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైద్య సేవలు, పారిశుధ్య నిర్వహణలో ఆయా శాఖలు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వాగులు వంకల దగ్గరికి ప్రజలు ఎవరు వెళ్లకుండా అధికారులు అవగాహన కల్పించాలని, ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. అంతకు ముందు సిఎం మాట్లాడుతూ రాబోయే రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసిందన్నారు. జిల్లా అధికార యంత్రాంగం యావత్తు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎక్కడా ప్రాణ నష్టం, పశు నష్టం, ఆస్తి నష్టం జరగకుండా తుపాన్ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అన్ని రకాలుగా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కంట్రోల్ రూముల ఏర్పాటు, సహాయ శిబిరాల నిర్వహణ, వ్యవసాయ, ఉద్యాన పంటల ఉత్పత్తులను కాపాడడం, కోత కోసిన ధ్యానం కొనుగోలు చేయడం తదితరాలలో సిఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. యుద్ధ ప్రాతిపదికన సహాయ కార్యక్రమాలను ముమ్మరం చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖరీఫ్ పంటలు కోతకు వచ్చి ఇంకా పొలాల్లో ఉంటే దాన్ని కాపాడే చర్యలు తీసుకోవాలన్నారు. కోత కోసిన ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని సూచించారు. రైతుకు ఎలాంటి నష్టం జరగకుండా తోడుగా ఉండేలా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ అందుబాటులో సిద్ధంగా ఉన్నాయన్నారు. వాటి సేవలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. గ్రామ సచివాలయ వ్యవస్థ వాలంటీర్ల వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. సహాయ శిబిరాల్లో అన్ని ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలి అన్నారు. శిబిరాలకు వచ్చినవారు ఎలాంటి ఇబ్బందులకు గురికారాదు. కనీస మౌలిక వసతులు తప్పనిసరిగా కల్పించాలన్నారు. సహాయ క్యాంపు శిబిరాలకు వచ్చిన ప్రతి ఒక్కరూ తిరిగి వెళ్ళేటప్పుడు సంతోషంగా చిరునవ్వుతో వెళ్లేలా కలెక్టర్లు ఏర్పాట్లు చేయాలిని, మిచౌంగ్ తుపాన్ సహాయ కార్యక్రమాలను పరిరక్షించేందుకు ప్రతి జిల్లాకు సీనియర్ ఐఎఎస్ అధికారులను నియామకం చేసినట్లు చెప్పారు. తుపాన్ తగ్గిన తర్వాత ప్రభావిత ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తా ఎక్కడ కూడా ఒక్క ఫిర్యాదు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌పి కృష్ణారావు, జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, ఎస్‌డిసి శ్రీలేఖ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ గిరీష, ఎస్‌పి కృష్ణారావు, జెసి

కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

మిచౌంగ్ తుపాన్ సహాయక చర్యల నిమిత్తం కలెక్టరేట్లో కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబరు 08561-293006 ఏర్పాటు చేశారు. తుపాన్ దృష్ట్యా జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ గిరీష తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ 24-7 ప్రకారం 3 షిఫ్టులు పనిచేస్తుందన్నారు. ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, మధ్యాహ్నం రెండు నుంచి రాత్రి 10 వరకు, రాత్రి పది గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు కంట్రోల్ రూమ్ పనిచేస్తుందన్నారు. ఏదేని అనుకోని అవాంఛనీయ సంఘటనలు ఎదురైతే పైన తెలిపిన కంట్రోల్ రూమ్ నంబరుకు ఫోన్ చేయవచ్చునని పేర్కొన్నారు.

సిపిఎస్ రద్దు చేసే వరకూ పోరాటం

- యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబిర్

ప్రజాశక్తి-రాయచోటి

సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ అమలు చేసే వరకూ పోరాటాం చేస్తామని యుటిఎఫ్ నూతన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబిర్ అన్నారు. అన్నమయ్య జిల్లా యుటిఎఫ్ నూతన కమిటీని ఆదివారం రాజంపేటలో శ్రీ వేంకటేశ్వర కల్యాణ మండపంలో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షులుగా టి.సుధాకర్ నాయుడు, జిల్లా అధ్యక్షులుగా హరిప్రసాద్, ఎస్.శివారెడ్డి, మహిళా సహాధ్యక్షులుగా కె.హేమలత, ప్రధాన కార్యదర్శిగా షేక్ జాబిర్, కోశాధికారిగా బి.చంద్రశేఖర్, కార్యదర్శులుగా పి.వెంకట సుబ్బయ్య, ఎ.అక్రమ్ బాషా, టి.భాస్కర్‌రెడ్డి, పురం వెంకటరమణ, సి.వి.రమణ మూర్తి, ఆర్.రెడ్డెమ్మ, ఎస్.దావుద్దీన్, కె.ఆదినారాయణ, వై.శ్రీధర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా షేక్ జాబిర్, బి హరిప్రసాద్, కె.హేమలత, డి.చెంగల్ రాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా వి.సురేంద్రరెడ్డి, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎ.విశ్వనాథరెడ్డి, సుబ్రమణ్యం, నీలేష్, ఎస్.అజ్మతుల్లా, ఎస్.ప్రసాద్, వై.మస్తానయ్య, ఎం.రమణయ్య, ఎంటిఎస్ ఉపాధ్యాయుల కన్వీనర్‌గా సురేష్ కుమార్, సిపిఎస్ జిల్లా కన్వీనర్‌గా సివి రమణ మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సోమవారం హరిప్రసాద్, జాబిర్ మాట్లాడుతూ సిపిఎం రద్దు, ఒపిఎస్ అమలుపై ప్రభుత్వం మాట ఇచ్చి తప్పిందన్నారు. పాత పెన్షన్ సాధన కోసం, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తామని తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు పేరుతో పాలకులు ప్రణాళికాబద్ధంగా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోగా ఉన్న హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. పాలకులు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగ, ఉపాధ్యాయులను కూడగట్టి ఉద్యమాలు చేపడతామని తెలిపారు.



యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్



యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాబిర్

7న జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటన



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాలో కరువు పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ఈ నెల 7వ తేదీన కేంద్ర కరువు బృందం పర్యటించనుందని కలెక్టర్ గిరీష అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ గిరీష కేంద్ర కరువు బృందం రాక సందర్భంగా ఏర్పాట్లపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటలకు కేంద్ర కరువు బృందం జిల్లాకు చేరుకుంటుందన్నారు. జిల్లాలో కరువు వల్ల దెబ్బతిన్న వివిధ పంటలను కేంద్ర బృందం పరిశీలిస్తుందని తెలిపారు. జిల్లాలో ఎక్కువగా 15,388 హెక్టార్లలో వేరుశనగ పంట వర్షా బావ పరిస్థితుల వల్ల పంట దిగుబడి తగ్గిందన్నారు. కరువు బృందం సభ్యులు రామాపురం, లక్కిరెడ్డిపల్లె, గాలివీడు, రాయచోటి, చిన్నమండెం, పెద్దమండెం, తంబళ్లపల్లె, కురబలకోట మండలాలలో పర్యటిస్తారని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖ, డ్వామా, నీటిపారుదల శాఖలు, ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసేందుకు 12/16 సైజు గల ఫోటోలను వెంటనే సిపిఒకు అందజేయాలని పేర్కొన్నారు. పంట నష్టాలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరుగుతుందని సిపిఒ కరువుకు సంబంధించిన నోట్స్ తయారుచేసి వెంటనే తమకు ఇవ్వాలన్నారు. కరువు బృందం రాక సందర్భంగా జిల్లాలోని సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వారి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, డిఆర్ఒ సత్యనారాయణ, ఆర్‌డిఒ రంగస్వామి, కలెక్టరేట్ కో-ఆర్డినేషన్ విభాగపు తహశీల్దార్ శ్రావణి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ ప్రసన్నకుమార్, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, పశుసంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పిల్లై, డ్వామా పీడీ మద్దిలేటి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



డిమాండ్ల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సర్పంచ్‌లు

నిధులు, విధులు కేటాయించాలి : సర్పంచ్‌ల సంఘం

ప్రజాశక్తి-పీలేరు

గ్రామ పంచాయతీలకు నిధులు, సర్పంచ్‌లకు విధులు కేటాయించాలని పీలేరు నియోజకవర్గం సర్పంచ్‌ల సంఘం డిమాండ్ చేసింది. సోమవారం పీలేరులోని కెవిఆర్ ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి సర్పంచ్‌ల సంఘ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం పంచాయతీలకు "నిధులు-విధులు" విడుదల చేయనందుకు రెండో దశ ఆందోళనకు పిలుపునిస్తూ, 16 డిమాండ్లతో కూడిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెల 15న కడపలో జరగ నున్న జోన్-4 సర్పంచ్‌ల సమావేశానికి ప్రజా ప్రతినిధులందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోన్ కో-ఆర్డినేటర్ కొత్తపు మునిరెడ్డి పాల్గొని 15న జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో పంచాయతీ ఛాంబర్ కార్యదర్శి జనార్దన్‌గౌడ్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘ ప్రధాన కార్యదర్శి అమ్మిటిరెడ్డి రాము, లలిత, లక్ష్మి ప్రసన్న, కమల్‌నాథ్ పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన ఖాదర్‌వలి

ప్రజాశక్తి-రాయచోటి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కాకినాడ సమీపంలోని ఉప్పాడ వద్ద యువగళం విడిది కేంద్రం వద్ద సోమవారం టిడిపి పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్ వలి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో ప్రజలు తండోపతండాలుగా వచ్చి లోకేష్ బాబు చేపట్టే పాదయాత్రను ఆదరిస్తున్నారని తెలిపారు. రాబోయే 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి అధికారం రావడం ఖాయమన్నారు.



లోకేష్‌తో ఖాదర్‌వలి

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

విధులు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన పోలీసు కానిస్టేబుల్ కె.రవి కుటుంబానికి ఎస్‌పి కృష్ణారావు ఆదేశాల మేరకు రూ.1.75 లక్షల ఆర్థిక సాయాన్ని అదనపు ఎస్‌పి డాక్టర్ వి.బి.రాజ్ కమల్ సోమవారం జిల్లా ప్రధాన కార్యాలయంలో అందజేశారు. పోలీసు వితరణ నిధి నుండి ఈ ఆర్థిక సాయం అందచేశారు. కానిస్టేబుల్ కె.రవి భార్య క్రాంతి కుమారికి ఆయన చెక్‌ను అందజేశారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా ఈ మొత్తాన్ని అందచేశామని పేర్కొన్నారు. విధి నిర్వహిణలో మరణించిన సిబ్బంది కుటుంబం యోగక్షేమాలు విచారించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమని పేర్కొన్నారు. పోలీసుల సంక్షేమానికి డిపార్ట్‌మెంట్ ఎల్లవేళలా అండగా ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో డిపిఒ ఎఎఒ కృష్ణుడు, సూపరింటెండెంట్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



కానిస్టేబుల్ భార్యకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎఎస్‌పి రాజ్‌కమల్

పంచాయతీల్లో నగదు రహిత లావాదేవీలు : డిపిఒ

ప్రజాశక్తి-రాయచోటి

గ్రామ పంచాయతీలలో పన్నులు, పన్నేతరాల లావాదేవీలు నగదు రహితంగా జరగాలని జిల్లాలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, విస్తరణ అధికారులను ఆదేశించినట్లుగా జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ కమిషనర్, గ్రామీణ అభివృద్ధి అధికారి సూచనల మేరకు,అన్నమయ్య జిల్లాలోని 501 గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు, విస్తరణాధికారులు ఈ ఏడాది ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలని పేర్కొన్నారు. నగదు రహిత లావాదేవీలు జరుపుటకు అన్నమయ్య జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు మిషన్లు, కోడ్లు కేటాయించామని తెలిపారు. నగదు రహిత లావాదేవీలు ఆశించిన స్థాయిలో పురోగతి కనబడలేదని పేర్కొన్నారు. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులు, విస్తరణాధికారులు పన్నులు, పన్నేతారాలను వేగవంతం చేయాలని సూచించారు. ఇకపై నగదు లావాదేవీలు జరపితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తెలంగాణలో కాంగ్రెస్ విజయంపై సంబరాలు

ప్రజాశక్తి-పీలేరు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ యువనేత, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ అన్నారు. సోమవారం పీలేరు అంబేద్కర్ కూడలిలో బాణాసంచా పేల్చి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సాయి సంపత్ కుమార్, నాయకులు మహేష్, హరీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూసుఫ్ పాల్గొన్నారు.



సంబరాలు చేసుకుంటున్న ఎన్ఎస్‌యుఐ నాయకులు

నేడు ఫెన్సింగ్ ఎంపికలు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈ నెల 8వ తేదీ నుండి పదవ తేదీ వరకు విజయం నగరం జిల్లాలో డిఎన్ఎ ఇండోర్ స్టేడియంలో జరగబోవు 10వ ఎపి ఇంటర్ డిస్ట్రిక్ట్ సబ్ జూనియర్, క్యాడెట్ విభాగానికి గాను మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఎ.చంద్ర కళావతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అండర్-14, అండర్-17 విభాగంలో బాల బాలికలు పాల్గొనవచ్చుని, 1-1-2010 తరువాత జన్మించినవారు సబ్ జూనియర్ (అండర్-14), 1-1-2007 నుండి 30-11-2010 మధ్యలో జన్మించినవారు క్యాడెట్ (అండర్-17) విభాగానికి అర్హులని తెలిపారు. పోటీలో పాల్గొన్న తలచిన వారు ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి ఐడి కార్డు కలిగి ఉండి దాని జిరాక్స్ తో పాటు ఆధార్ కార్డు జనన ధ్రువీకరణ జిరాక్స్ పత్రాలు తీసుకొని వ్యక్తిగత పెన్సింగ్ పరికరాలతో హాజరు కావాలని సూచించారు.

వృత్తి నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-రాయచోటి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పిఎంకెవివై పథకం ద్వారా క్రాంప్టన్ సౌజన్యంతో నేషనల్ అకాడెమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ జిల్లా ద్వారా రాయచోటిలోని పట్టణ ప్రాంతంలోని ప్లంబర్లకు రెండు రోజుల వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తున్నాట్లు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.రాకేష్ సోమవారం ఒక ప్రకటన పేర్కొన్నారు. ప్లంబర్ వృత్తి నందు మూడు సంవత్సరాల అనుభవం ఉన్న అభ్యర్థులకు రాయచోటిలో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థుల ధరఖాస్తుదారులు తేదీ 08.12.2023 లోపల 19 సంవత్సరాల నుండి 54 ఏళ్ల వయస్సు గల అభ్యర్థులు వారి ఆధార్, బ్యాంక్ అకౌంట్‌తో సంప్రదించాలని పేర్కొన్నారు. ప్లంబర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి టి షర్ట్, క్యాప్, రూ.1200 విలువ గల పనిముట్లు, శిక్షణలో పాసైన వారికి రూ.500 స్టై ఫండ్, భోజనం కల్పిస్తామని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 9000517637, 8332020532 నంబర్లపై సంప్రదించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.



ఇవిఎంల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్న గోపాలకృష్ణ

ఇవిఎంలపై అవగాహన కలిగి ఉండాలి : ఇఆర్‌ఒ

ప్రజాశక్తి-పీలేరు

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు ఇవిఎంల వినియోగంపై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని ఓటర్ల నమోదు అధికారి గోపాలకృష్ణ తెలిపారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పీలేరు నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలకు చెందిన 50 మంది సెక్టోరల్ అధికారులకు ఇవిఎంల నిర్వహణపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఆర్‌ఒ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న బ్యాలెట్ యూనిట్‌లో 16 మంది వరకు అభ్యర్థులు, వారికి కేటాయించిన గుర్తులు మాత్రమే ఉంటాయని, అంతకుమించి అభ్యర్థులు పోటీలో ఉంటే అదనంగా మరో బియును వినియోగించుకోవాల్సి ఉంటుందని తెలియజేశారు. ఓటరు తనకు నచ్చిన అభ్యర్థి గుర్తుకు ఓటు వేశాక, ఆ గుర్తు, అభ్యర్థి పేరు, వరుస సంఖ్య ఈవీఎంలో ఏడు సెకండ్ల పాటు కనబడుతుందని, ఆ తర్వాత అది ప్రింటై బాక్సులో పడుతుందని అన్నారు. పీలేరు మండల తహశీల్దారు ధనుంజయులు, గణాంకాల అధికారి రామ్మోహన్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై ఓటరుకున్న అనుమానాలు, ప్రజల్లోని అపోహలు నివృత్తి చేయాల్సిన అవసరం, బాధ్యత కూడా సెక్టోరల్ అధికారులపై ఉందని చెప్పారు. శిక్షణ పొందిన వారు తమకు కేటాయించిన పోలింగ్ బూత్ ప్రాంతాల్లో పర్యటించి, అక్కడి పరిస్థితులపై నివేదికలను తయారుచేసి అంది ఇవ్వాల్సిన అవసరం ఉందని సూచించారు. కార్యక్రమంలో గుర్రంకొండ, కలకడ, కె.వి.పల్లి, వాల్మీకిపురం, కలికిరి, పీలేరు మండలాలకు చెందిన సెక్టోరల్ అధికారులు, పీలేరు, గుర్రంకొండ, కెవి.పల్లి మండలాల తహశీల్దారులు ధనుంజయులు, ఖాజాబీ, నరసింహులు, ఎఎస్ఒ రామ్మోహన్, ఆర్ఐ చాణక్య పాల్గొన్నారు.

ప్రసాద్‌బాబుకు సర్పంచ్‌ల సంఘం సన్మానం

ప్రజాశక్తి-రాయచోటి

టిటిడి మాజీ పాలక మండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబును గాలివీడు రోడ్‌లోని తన కార్యాలయంలో సోమవారం సాయంత్రం రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, రాయలసీమ జోన్ కో-ఆర్డినేటర్ కొత్తపు మునిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ల సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని సర్పంచ్‌లు అందరూ నిధులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రసాద్ బాబు మాట్లాడుతూ రాబోయేది తెలుగుదేశం పార్టీనేనన్నారు. రాష్ట్రంలో సర్పంచ్‌లు అందరికీ తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రసాద్ బాబును శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి పార్థసారథిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పల్లపు వాసు, ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు నాగార్జున అచారి పాల్గొన్నారు.



ప్రసాద్‌బాబును సన్మానిస్తున్న సర్పంచ్‌ల సంఘం నాయకులు

వాలంటీర్ల తొలగింపు అన్యాయం : బిఎస్‌పి

ప్రజాశక్తి-మదనపల్లి

ఎమ్మెల్యే నవాజ్‌బాష ఆదేశాలతో అకారణంగా వాలంటీర్లను తొలగించడాన్ని నిరసిస్తూ మదనపల్లి మున్సిపల్ కార్యాలయం ముందు బిఎస్‌పి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే వాలంటీర్లను వేధింపులకు గురిచేస్తూ వాళ్లని అకారణంగా తొలగిస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక పదవ వార్డులో పనిచేస్తున్న సంధ్యారాణి, రవికుమార్‌లను జగనన్న ఆరోగ్య సురక్ష, ఆయుష్మాన్ భారత్ ఇకెవైసిలు చేయలేదని కారణాలు చూపించి వారిని తొలగించారని పేర్కొన్నారు. వాస్తవానికి వారి డేటా ప్రకారం వారు తీసుకున్న టార్గెట్లు వారు 100 శాతం పూర్తి చేశారని తెలిపారు. కక్ష సాధింపు ధోరణితో నవాజ్‌బాషా ఆదేశించి వారిని ఉద్యోగం నుంచి తొలగించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వాలంటీర్లను తన మానసపుత్రికలు అని చెప్తూ ఉంటే మరి మదనపల్లి నవాజ్‌బాష వారిని అకారణంగా కక్ష సాధింపుతో వేధింపులు గురి చేస్తూ తొలగించడం సమంజసం కాదని పేర్కొన్నారు. వాలంటీర్లు నేటి సమాజంలో మీ పార్టీలకు పనిచేస్తే ఒకరకంగా లేకపోతే ఇంకో రకంగా వ్యవహరిస్తూ వారు ప్రభుత్వానికి అన్ని రకాలుగా సహకరిస్తున్నారన్నారు. మదనపల్లి నియోజకవర్గంలో ఎవరైతే వాలంటీర్లుగా తొలగించబడ్డారో వారి పక్షాన కచ్చితంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. వారికి కచ్చితంగా ఉద్యోగ భద్రత కల్పించాలని లేకపోతే వారు ఎటు కానీ వ్యక్తులుగా మిగిలిపోతారని తెలిపారు. నవాజ్‌బాష సాధారణంగానే దళిత మైనార్టీ వ్యతిరేకన్నారు. దానికి త్వరలోనే సాక్షాధారంతో ముందుకు వస్తారని తెలియజేశారు. నవాజ్‌బాషకు తెలియని విషయం ఏంటంటే ఆయన ఇప్పుడు వీరిని వాలంటీర్ల ఉద్యోగాల నుండి తొలగించారు, కానీ మదనపల్లి ప్రజలు ఆయనను ఎప్పుడో వారి మనసులో నుంచి తొలగించేసారని తెలియజేశారు. అధికారులకు కూడా సూచన చేస్తూ దయచేసి ప్రజాప్రతినిధులు చెప్పినవన్నీ మీరు చేయకూడదన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఇస్తే ఖచ్చితంగా చట్టపరమైన అంశాలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. అనంతరం మదనపల్లి మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి వారికి సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆమెకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో వాలంటీర్లు సంధ్యారాణి రవికుమార్, బిఎస్‌పి నాయకులు రమణ, బాలాజీ, శివ, శీను, ప్రశాంత్, లక్ష్మీపతి, అనిల్, కన్నా, ప్రసాద్‌రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న బిఎస్‌పి నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న ఖలీల్‌బాషా

నగర పంచాయతీ అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై పలమనేరు నియోజకవర్గ పరిశీలకులు, మాజీ ఎంపిపి పాగోడ ఖలీల్‌బాషా ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖలీల్‌బాషా సూచనలు, సలహాలతో నగర పంచాయతీ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈ సందర్భంగా ఖలీల్‌బాషా మాట్లాడుతూ ముఖ్యంగా డ్రైనేజీ కాలువల నిర్మాణం, తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం పట్టణంలో డ్రైనేజీ కాలువ పనులు సత్వరమే ప్రారంభించి పూర్తి చేయాలని, పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తిచేయాలని ఇంజినీరింగ్ అధికారులకు తెలిపారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా పరిశీలించిన పనుల కోసం కోటి రూపాయలు రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి ఎంపీ నిధుల నుంచి చేపట్టిన పనులో నాణ్యతపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. నగర పంచాయతీ అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో ఆయన సహాయ, సహకారాలతో మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ సిరాజ్ చిన్నిరెడ్డి, వైసిపి జిల్లా ప్రచారకార్యదర్శి ఆయూబ్ బాషా, సచివాలయ కన్వీనర్ గుమ్మడియాల చాంద్‌బాషా, ఇనాయత్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సరోజ్ బాషా, ప్రణతి, రాజశేఖర్, అలీఖ్య, జియా పాల్గొన్నారు.

క్రీడా పరికరాలు మంజూరు

ప్రజాశక్తి-గాలివీడు

మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు పంపిణీ చేయడానికి క్రీడా పరికరాలు మంజూరైనట్లు ఎంపిడిఒ శేఖర్‌నాయక్ పేర్కొన్నారు. క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీ బాల్, కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిట్ క్రీడల్లో విజయం పొందిన వారికి బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. సచివాలయ పరిధిలో క్రీడలు ఆడుకోవడానికి కూడా పరికరాలు, క్రీడల్లో గెలుపొందిన వారికి కూడా బహుమతులు మంజూరు అయినట్లు తెలిపారు. క్రికెట్ సంబంధించి 51 కిట్లు, బ్యాడ్మింటన్‌కు 168, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిట్ కిట్లను ఎంపిడిఒ కార్యాలయంలో భద్రపరిచినట్లు తెలిపారు.


మాట్లాడుతున్న డిఇ శ్రీహరిరావు

ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండలంలో జరుగుతున్న జగనన్న ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని హౌసింగ్ డిఇ శ్రీహరిరావు తెలిపారు. సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఇంకా పునాది, గోడలు, రూఫ్ లెవెల్ స్థాయిలో 509 ఇళ్లు ఉన్నాయని వాటిని త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వాలంటీర్ల సహకారంతో లబ్ధిదారులను చైతన్యపరిచి జనవరి 31నాటికి నిర్మాణపు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపిడిఒ సురేంద్రనాథ్, హౌసింగ్ ఎఇ సుజాతలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అరణ్య వాసం పూర్తయింది : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి అరణ్యవాసం అయిపోయిందని గత వైభవం పునః ప్రారంభమయిందని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నెహ్రూ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి కంచుకోట లాటిందని చెప్పారు. రాష్ట్ర విభజన కారణంగా 10 సంవత్సరాలు అధికారం కోల్పోయి అరణ్యవాసం చేయాల్సి వచ్చిందని చెప్పారు. తెలంగాణలో 10 సంవత్సరాలు అరణ్య వాసం ముగియడంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. అదే విధంగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వస్తుందని తులసిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మొన్న కర్నాటకలో కాంగ్రెస్, నిన్న తెలంగాణలో కాంగ్రెస్, రేపు ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ అని నినాదంతో ముందుకు వెళ్తుతున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 6 సూత్రాలు అమలు చేస్తామన్నారు. **రోశయ్య రాజకీయ భీష్ముడు..** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య ద్వితీయ వర్ధంతిని వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కె.శే. రోశయ్య గొప్ప ఆర్థిక వేత్త అన్నారు. 15 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టి దేశంలోనే రికార్డు నెలకొల్పారని చెప్పారు. పదవులకే రోశయ్య వన్నె తెచ్చినట్లు చెప్పారు. రాజకీయ భీష్మా చారుడని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉత్తన్న, రామకృష్ణ, నరసింహారెడ్డి, బద్రి, వినయ్, బాలం సుబ్బరాయుడు, వేముయ్య పాల్గొన్నారు. **తులసిరెడ్డికి సన్మానం..** పులివెందుల, సింహాద్రిపురం మండలాల కాంగ్రెస్ నాయకులు పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డిని ఘనంగా సన్మానించారు. పులివెందుల మండల కన్వీనర్ తిరుపాల్ రెడ్డి, సింహాద్రిపురం మండల కన్వీనర్‌గా శివలు కాంగ్రెస్ అధిష్టానం నియమించింది. ఈ నేపథ్యంలో సోమవారం వేంపల్లెలో ఉన్న పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డిని పులివెందుల, సింహాద్రిపురం మండలాల కన్వీనర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. పదవులు పొందినందుకు తులసిరెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

అద్దె భారమై..సచివాలయం తరలింపు

ప్రజాశక్తి - ముద్దనూరు

ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయాల వ్యవస్థ ఏర్పాటు చేశారు. జనాభా ప్రాతిపదికన మండల కేంద్రంలో 1,2 సచివాలయాలు ఏర్పాటు చేశారు. సచివాలయం -1 సంబంధించి మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో, సచివాలయం -2 స్టేట్ బ్యాంకు సమీపంలో అద్దె ఇంట్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అద్దె భారం కావడంతో గత శుక్రవారం నుండి అధికారులు కార్యాలయాన్ని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి తరలించారు. మూడు రోజులుగా సచివాలయం తరలింపుపై సరైన సమాచారం లేకపోవడంతో సచివాలయం తరలింపు విషయం తెలియని ప్రజలు కార్యాలయం వద్దకు వచ్చి వెనుదిరుగుతున్నారు.

త్వరలో కొత్త సచివాలయానికి మారుస్తాం : ఇఒపిఆర్‌డి

సచివాలయం -2 కార్యాలయం సంబంధించిన అద్దె ఇంట్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని ఇఒపిఆర్‌డి వీరభద్రుడు పేర్కొన్నారు. ఇంటి యజమాని ప్రతి ఏడాది అద్దె పెంచడమనే ప్రస్తుత సచివాలయం -1కు తరలించామని, త్వరలోనే కొత్త సచివాలయంలోకి మారుస్తామని తెలిపారు.

నేడు విద్యా సంస్థలకు సెలవు

ప్రజాశక్తి-రాయచోటి

జిల్లాపై మిచౌంగ్ తుపాన్ ప్రభావం నేపథ్యంలో జిల్లాలోని పాఠశాలలు, విద్యాసంస్థలకు మంగళవారం సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. తుపాన్ ప్రభావం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైల్వే కోడూరు, రాజంపేట, తదితర ప్రాంతాలలో తుపాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. అధికారులు సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఈదురు గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ సూచన మేరకు, జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

రహదారిపై వరద నీటి ప్రవాహం

వాహనాల రాకపోకలకు అంతరాయం
పనులు పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే 'కొరముట్ల'

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

మిచౌంగ్ తుపాన్ కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల పరిధిలోని బాలపల్లి-కుక్కలదొడ్డి మార్గమధ్యలోని జాతీయ రహదారి ప్రక్కన జలపాతంలా వరద నీరు ప్రవహిస్తోంది. వరద నీటి ప్రభావంతో రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ స్తంభించి పోవడంతో ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అధికారులతో మాట్లాడి జెసిబి సాయంతో బండరాళ్లను తొలగింప జేశారు. పనులను పనులను స్వయంగా పర్యవేక్షించి అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి ఏడాది నవంబర్, డిసెంబరు నెలల్లో కురిసే భారీ వర్షాలకు బాలపల్లె వద్ద ప్రధాన రహదారి ప్రక్కన జలపాతంలా రోడ్డుపై నీరు ప్రవహించి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దీనికి శాశ్వత పరిష్కారం మార్గం చూపాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఎమ్మెల్యేతో పాటు వైఎస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, కుక్కలు దొడ్డి సర్పంచ్ రమణ, స్థానిక నాయకులు వరద సహాయక చర్యల్లో పాల్గొన్నారు.


పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

'మిచౌంగ్'తో అప్రమత్తంగా ఉండాలి : ఎంపిడిఒ


గ్రామ కార్యదర్శులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ మల్లీశ్వరి

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని ప్రజలు మిచౌంగ్ తుఫాన్‌తో అప్రమత్తంగా ఉండాలని ఎంపిడిఒ మల్లీశ్వరి, ఇఒపిఆర్‌డి రామచంద్రారెడ్డిలు తెలిపారు. సోమవారం ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో మిచౌంగ్ తుఫాన్ ప్రభావం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ మాట్లాడుతూ తుఫాన్ ముప్పు పొంచి ఉండటంతో రాష్ట్ర విపత్తుల సంస్థ హెచ్చరికలు జారీ చేసిందని, ప్రజలు ముందుగానే కొన్నిజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అధికారుల ఆదేశాల ప్రకారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు తుఫాన్ ప్రభావం తగ్గే వరకు పంచా యతీ హెడ్ క్వార్టర్స్‌లోనే ఉండి పర్యవేక్షించాలని అన్నారు. తుఫాన్ ప్రభావం తగ్గేవరకు పంచాయతీ కార్యదర్శులకు ఎటువంటి సెలవులు తీసుకోవద్దని సూచించారు. గ్రామ సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, కంట్రోల్ రూమ్ ఆపరేటర్‌గాసురేంద్రను నియమించినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలలో తుఫాన్ ప్రభావం వల్ల విపత్తు సంభవిస్తే ప్రజలు కంట్రోల్ రూమ్‌కు సమా చారం అందించాలని తెలిపారు. పునరావాస శిబిరాల్లో సౌకర్యాలు ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకో వాలని కోరారు. ఆహారం, తాగునీరు, మందుల సరఫరా, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. తుఫాన్ వల్ల విద్యుత్, రవాణా, సమాచార, కమ్యూనికేషన్ల వ్యవస్థ దెబ్బతింటే కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేయాలన్నారు. గ్రామాలలో నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ పౌడర్, ఓహెచ్ ఎస్ఆర్ లార్వాలు అభివృద్ధి కాకుండా చల్లాలని అన్నారు. తుఫాన్ వల్ల ప్రజలకు ఎటువంటి ఆరోగ్యం బాగా లేకపోయినా మెడికల్‌క్యాంపు నిర్వహించాలని పేర్కొన్నారు. విపత్తులు సంభవిస్తే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు 8008989060, 8184815080లను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఇఒ పిఆర్.రామచంద్రారెడ్డి, పంచాయతి సెక్రటరీ చంద్రుడు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి సిఎం జగన్ :'చింతల'

ప్రజాశక్తి-కలికిరి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతి అని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రంలోని మదనపల్లిరోడ్డులో గల సిఎల్‌ఆర్‌సి భవనంలో నియోజకవర్గంలో జలకళ ద్వారా లబ్ధి పొందిన రైతులకు వ్యవసాయ బోరు, మోటర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జలకళ పథకం ద్వారా లబ్ధిదారులైన రైతులకు 7 లక్షల నుంచి 8 లక్షల వరకు వెచ్చించి రైతుకు జీవిత భరోసా కల్పిస్తుందని అన్నారు. ఒక్కసారి బోరు వేస్తే జీవితాంతం గుర్తు పెట్టుకుని రైతు ఇబ్బంది పడకుండా ఆర్థిక భరోసా కలుగుతుందనే సదుద్దేశంతో సిఎం ఈ పథకాన్ని అందుబాటులోకి తెచ్చారని అన్నారు. నియోజకవర్గంలో దాదాపు 200 మంది రైతులకు జలకల ద్వారా లబ్ధి చేకూరందని, ఇంకా 300 రైతులకు లబ్ధి చేకూరాలని అతి త్వరలో మిగిలిన రైతుల కూడా లబ్ధి చేకూరేలా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎపిడి నందకుమార్‌రెడ్డి, ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, జడ్‌పిటిసి పద్మజాలోకవర్ధన్, గుట్టపాలెం సర్పంచ్ రెడ్డివారి వెంకట్ రెడ్డి, నాయకులు మధురెడ్డి, మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, మహేంద్రరెడ్డి, రైతులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు మోటర్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి

ఇవిఎంలపై అవగాహన



ఇవిఎంలపై అవగాహన కల్పిస్తున్న ఎంఇఒ వెంకటరమణ

ప్రజాశక్తి-ములకలచెరువు

ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఇవిఎంల ద్వారా ఓటు వినియోగించుకునే విధానంపై అవగాహన పెంచుకోవాలని ఎంఇఒ వెంకటరమణ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని గుడుపల్లి, సొంపల్లి పంచాయతీలలోని పోలింగ్‌స్టేషన్‌లలో సెక్టోరియల్ ఆఫీసర్ ఎంఇఒ వెంకటరమణ ఓటర్లకు ఇవిఎంల ద్వారా ఓటు వేసే పద్ధతి, వివి ప్యాడ్‌లో వేసిన ఓటు సరి చూసుకోనే పద్ధతిని పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఫారం-6 ద్వారా18 ఏళ్లునిండిన యువత ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, ఫారం-7 ద్వారా ఓటరు జాబితాలో తప్పొప్పులు సరి చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో విఆర్ఒ, ఓటర్లు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** మండలంలోని గోపిదిన్నె, కొట్టాలలోని ఆరు పోలింగ్ కేంద్రాలలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఫ్యాక్టోరియల్ ఆఫీసర్ రమణకుమార్‌లు ఓటర్లకు ఇవిఎం మిషన్లపై అవగాహన కల్పిస్తూ ఓటు వేసే విధానాన్ని వివరించారు.

వరి నూర్పిడి ప్రారంభం

పొలాల్లోనే ధాన్యం అమ్మకాలు


సీతారామాపురం వద్ద ధాన్యాన్ని విక్రయిస్తున్న రైతులు

ప్రజాశక్తి - చాపాడు

ఖరీఫ్‌లో సాగైన వరి పంట నూర్పిడి పనులు ప్రారంభమైనాయి . రైతులు పంట పోలాల్లోనే అమ్మకాలు చేపడుతున్నారు. నూర్పిడి పనులు ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ప్రభుత్వ ఆధ్వర్యంలో కొనుగోలు చేపట్టలేదు. దీంతో రైతులు పంట పొలాల్లోనే అమ్మకాలు చేపడుతున్నారు. పైగా గతంలో కంటే ఈ సారి ధరలు అధికంగా ఉండడంతో విక్రయిస్తున్నారు. జిల్లాలో కేసి కెనాల్ కింద సాగు పూర్తిగా తగ్గింది. జిల్లాలోనే వరి సాగు చాలా వరకు తగ్గింది. గతంలో కుందు ,పెన్నా నదులు, తెలుగు గంగా, మైలవరం, పైడిపాలెం, చిత్రావతి, గండికోట రిజర్వాయర్ల పరిధిలో 1.10 లక్షల ఎకరాలకు పైగా రైతులు వరి పంటను ఖరీఫ్ సీజన్‌లో సాగు చేపట్టేవారు. ఈ ఏడాది వర్షాలు సాధారణం కంటే తక్కువగా కురవడంతో సాగు గణనీయంగా తగ్గింది. ప్రస్తుతం పంట నూర్పిడి పనులు గత నెల రెండవ వారం నుంచి ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం తుఫాన్‌కు వరి పంట నూర్పిడి చేస్తున్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఎకరాకు 24 నుంచి 30 బస్తాల వరకు దిగుబడి వస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రైతులు వరి ధాన్యాన్ని నిల్వ ఉంచుకునే వసతులు లేకపోవడం, ఆర్థిక ఇబ్బందుల కారణంగా పంట పొలాలలోనే అమ్మకాలు చేపడుతున్నారు. పుట్టి (600 కేజీలు) జిలకర రకం రూ. 16వేల లోపు పలుకుతోంది. వరి ధాన్యాన్ని ఆరబెట్టి అమ్మకాలు చేపడితే తరుగులు వస్తాయని దీంతో రైతులు కూడా పొలాలలో అమ్మకాలు చేపడుతున్నారు.

అల్లాడుపల్లెలో అన్నదానం

చాపాడు : మండల పరిధిలోని అల్లాడుపల్లె వీరభద్ర స్వామి ఆలయ ఆవరణంలో కార్తీక మూడవ సోమవారం సంద ర్భంగా సర్పంచ్ జి.సి కిషోర్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన కోలాటం భక్తులను అలరించింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళా కళాకారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో అల్లాడుపల్లెకు చేరుకున్నారు. గ్రామ సమీపంలోని కుందూ నదిలో కార్తీక స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఇఒ శ్రీనివాసులు ,ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ఆర్య వైశ్య, కల్యాణ మండపంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

పులివెందుల రూరల్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని రౌడీషీటర్లకు సోమవారం ఎస్ఐ హుసేన్ కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసులు ఎప్పుడూ నిఘా ఉంటుందని, 15 రోజులకు ఒకసారి స్టేషన్‌కు వచ్చి కనిపించాలని సూచించారు. ఊరు నుండి బయటకు వెళ్లేట ప్పుడు పోలీసులకు సమా చారం ఇవ్వాల న్నారు.

వైసిపి నాయకుడిని కఠినంగా శిక్షించాలి

ఎర్రగుంట్ల : పట్టణ పరిధిలోని సచివాలయంలో పనిచేస్తున్న సెక్రటరీని లైంగిక దాడికి పాల్పడిన వైసిపి నాయకుడిని కఠినంగా శిక్షించాలని బాధితురాలి తల్లి అధికారులను వేడుకున్నారు. సోమవారం కమిషనర్‌కు బాధితురాలు ఫిర్యాదు చేయడంతో విషయం బయటపడింది. ఈ సందర్భంగా ఆమె తల్లి విలేకర్లతో మాట్లాడుతూ చాలా రోజుల నుంచి తమ అమ్మాయిని వేధిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ విషయం అతని ఇంట్లో చెప్పినా పట్టించుకోవడం లేదని తెలిపారు. వైసిపి నాయకుడి నుంచి తమ అమ్మాయికి ప్రాణహాని ఉందని వాపోయారు. తప్పు చేశానని పశ్చాత్తాపం లేకుండా 'మాబావ ఎమ్మెల్యే ఆయనే చూసుకుంటాడు' అని చెప్పి వెళ్లిపోవడం దారుణమని వాపోయారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ అమ్మాయిని వేధిస్తున్న వైసిపి నాయకుడిపై చర్యలు తీసుకుని తమకు రక్షణ కల్పించాలని ఆమె కోరారు.

ఘనంగా వై.ఎస్.మధు జన్మదిన వేడుకలు

పులివెందుల రూరల్ : పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం వైసిపి ఇన్‌ఛార్జ్ వై.ఎస్ మదనమోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను నాయకులు, కార్య కర్తలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మధు నివాసానికి వెళ్లి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు వైసిపి నాయకులు స్వచ్ఛంద సంస్థలలో బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి వారికి తినిపించారు.

ప్రహరీని నిర్మించాలి : ఎస్ఎఫ్ఐ

జమ్మలమడుగు: వందేళ్ల చరిత్ర కలిగినటువంటి పిఆర్ ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానం కాంపౌండ్ గోడను నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎ. వినయ్‌కుమార్ కోరారు. సోమవారం ఆర్‌డిఒ శ్రీనివాసులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకుడు మాట్లాడుతూ పట్టణంలో ఏ పోటీలైనా ఇదే మైదానంలో నిర్వహి స్తారని తెలిపారు. పైగా పట్టణ వాసులకు వాకింగ్, స్పోర్ట్స్ ఆడేందుకు క్రీడా మైదానం ఉపయోగపడుతోందని చెప్పారు. అలాంటి మైదానానికి ప్రహరీ లేనందున మురుగునీరంతా వచ్చి చేసి అధ్వానంగా మారుతోందని వాపోయారు. రాత్రి సమయంలో కొంత మంది మందుబాబులు మద్యం సేవించి మైదానంలోనే మద్యం సీసాలను పగలగొడుతున్నారని, కొన్ని అసాంఘిక కార్యక్రమాలకు ఈ క్రీడా మైదానం అడ్డాగా మారిపోయిందన్నారు. వీటి వల్ల విద్యార్థులకు క్రీడలు ఆడుకోవడానికి, వ్యాయామం చేసే వారందరికీ ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. వెంటనే మైదనానికి ప్రహరీని నిర్మించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, రాజేష్ , హర్షవర్ధన్ పవన్ విద్యార్థులు పాల్గొన్నారు.


సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపిపి శ్రీదేవి రవికుమార్

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం : ఎంపిపి

ప్రజాశక్తి-కలకడ

మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఎంపిపి శ్రీదేవిరవికుమార్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గంగాపురం పంచాయతీ కత్తివారిపల్లిలో సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల మేనిఫెస్టోలో ఏదైతే చెప్పారో హామీలన్నిటిని 99 శాతం నెరవేర్చారని అన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ద్వారా పేదరిక నిర్మూలన జరిగిందని, మహిళలు ఆర్థి కంగా ఎదిగారని, మహిళలను ప్రోత్సహించడానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సచివాలయ వ్యవస్థ, విలేజ్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రాలు, పాలడైరీలు, లైబ్రరీలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పరిపాలన చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ జి.పరమేశ్వర్‌రెడ్డి,సెక్రటరీ జానకిరామ్, రామ్మూర్తినాయుడు, సర్పంచ్ రామచంద్ర, వైసిపి నాయకులు ఆదిత్య, కుమారరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.**గాలివీడు :** మండలంలోని గరుగుపల్లి గ్రామానికి 2019 నుంచి ఇప్పటి వరకు ప్రత్యక్ష, పరోక్ష నగదుబదిలీ కింద రూ.26.10 కోట్లు మంజూరు అయ్యిందని వైస్ ఎంపిపి మిట్టపల్లి యధుభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. గరుగుపల్లి గ్రామ సచివాలయంలో ఏర్పాటుచేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన పథకాలను లబ్దిదారులకు వాలంటీర్లు వివరించాలని చెప్పారు. కార్యక్ర మంలో మాజీ ఎంపిపి చిన్నరెడ్డి, ఎంపిడిఒ శేఖర్‌నాయక్, వైస్ ఎంపిపి టు గాలి శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులునాయక్, రామాంజ నేయరెడ్డి వాలంటీర్లు, పలువురు ప్రజలు పాల్గొన్నారు.

సందర్శకులతో పోటెత్తిన మల్లయ్య కొండ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

మండల కేంద్రానికి సమీపంలో మల్లయ్యకొండపై వెలసిన శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి ఆలయం సోమవారం సందర్శకులు, భక్తులతో కిటకిటలాడింది. కార్తీక మాసం మూడవ సోమవారం కావడంతో భక్తులు మల్లయ్య కొండపై కేదారేశ్వరస్వామి వ్రతాన్ని జరిపింఆచరు. పూజారి ఈశ్వరప్ప, మల్లికార్జునలు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.

అభివృద్ధి పేరుతో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రజలకు ఇబ్బంది పడకుండా అభివృద్ధి పనులు చేయాలని తెలుగుదేశం పార్టీ శాసన మండలి సభ్యులు భూమి రెడ్డి రాంగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో రోడ్ల విస్తరణ చేపట్టిన, పరిహారం మాత్రం ఇష్టం సారంగా రాజకీయ పలుకుబడి ఉన్నవారికి మాత్రమే ఇచ్చి, లేని వారికి ఇంతవరకు పరిహారం అందించ లేదని వాపోయారు. అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆర్టీసీ పాత బస్టాండ్ వద్ద వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే నాలుగు సార్లు మార్చిందని చెప్పారు. దీనికోసం లక్షల రూపాయలు ప్రజల సొమ్ము దుర్వినియోగమైందని చెప్పారు. అంకాలమ్మ స్వామి ఊరేగింపు గతంలో మాదిరిగానే నిర్వహించే విధంగా రహదారి ఏర్పాటు చేయాలన్నారు.

'బిసిల బాంధవుడు మన చంద్రన్న' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

జిల్లా బిసి సెల్ విభాగం తరపున ప్రచురించిన 'బిసి బాంధవుడు మన చంద్రన్న' అనే పుస్తకాన్ని సోమవారం స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 74 మంది బిసి నేతలను చంపిన జగన్ సర్కార్, 5 వేల మందిపై దాడులు చేశారని పేర్కొన్నారు. వైసిపి హయాంలో బిసిల జీవితాలను నిర్వీర్యం చేశారని, ఆ వాస్తవాలను తెలియజేసేందుకే పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్నామని చెప్పారు. ఆదరణ లాంటి 30కి పైగా సంక్షేమ పథకాలు రద్దు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. ఎన్టీఆర్ బలహీన వర్గాలకు రిజర్వేషన్ కల్పించగా, బాబు 34 శాతానికి పెంచగా, జగన్ 24 శాతానికి పరిమితం చేశారన్నారు. టిడిపి హయాంలో బడ్జెట్ తక్కువ, వైసిపి హయాంలో బడ్జెట్ ఎక్కువ అయినా వారికి న్యాయం జరగలేదని వాపోయారు. బిసిలను అణగదొక్కేందుకే వైసిపి పాలన సాగుతోందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా బిసి ఉపాధ్యక్షులు మేకల బాబు, సుబ్బయ్య, సిద్దయ్య పాల్గొన్నారు.

వృద్ధులను ఆదరించాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

వృద్ధులను ఆదరించినప్పుడే సమ సమాజం ఆవిష్కృతమవుతుందని సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (సిర్డ్స) అధ్యక్షులు సుబ్బారెడ్డి అన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో కీ.శే. మందాడి బసిరెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం వారి మనుమడు లోకేష్ రెడ్డి సహకారంతో శివారు ప్రాంతంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు అన్ని రకాల సేవలు అందిస్తున్న ఆశ్రమ నిర్వాహకులకు అభినందించారు. వృద్ధులతో ధ్యానం చేయిస్తూ మానసిక ఉల్లాసానికి దోహదపడాలన్నారు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుపాలన్నారు. వృద్ధులు ఈ వయసులో ఇతరత్రా ఆలోచనలు లేకుండా ప్రశాంత జీవనం గడపాలని కోరారు. కార్యక్రమంలో ఒంటెద్దు చెన్నమ్మ లోకేష్ రెడ్డి సొసైటీ సభ్యులు రమణమ్మ గంగాభవాని చంద్రబాబు నాయుడు అల్లా ప్రకాష్ ఆశ్రమ మేనేజర్ రఘునాథ్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

వ్యాపారం అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

వ్యాపారాన్ని చ క్కగా చేసుకుని అభివృద్ధి చెందాలని వైసిపి ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి తెలిపారు. సోమవారం మూడు రోడ్ల కూడలి వద్ద ఏర్పాటు చేసిన ' శైలజ ఎంటర్ ప్రైజస్ షాప్' ను ఆయన ప్రారంభించారు. పూజా కార్యక్రమాలను నిర్వ హించిన తర్వాత ప్రొప్ర యిటర్ కర్రు రామకృష్ణారెడ్డితో కలిసి దుకాణాన్ని ప్రారంభించి అభినందనలు తెలియజేశారు. అనంతరం ప్రొప్రయిటర్ మాట్లాడుతూ తమ వద్ద గృహ అవసరాలకు, రైతులకు సంబంధించిన పివిసి పైపులు, ప్లంబింగ్, ఫిట్టింగులు అందుబాటులో ఉన్నాయన్నారు. సరసమైన ధరలకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు, మోరగుడి, జమ్మలమడుగు వాసు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పొన్నపురెడ్డి గిరిధర్ రెడ్డి, శ్రీ షిరిడి సాయి డిగ్రీ కళాశాల యాజమాన్యం కర్రు సంజీవరెడ్డి, ఎన్.ఆర్ రాజు, రామకృష్ణారెడ్డి సమీప బంధువులు స్నేహితులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) విద్యార్థులు డిగ్రీ తరువాత సాఫ్ట్‌వేర్‌తోపాటు అన్ని రంగాల్లో రాణించాలని కరస్పాండెంట్ ఎల్. నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైఎంఆర్ కాలనీలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో శ్రీ వేదవ్యాస కాలేజీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ తర్వాత ఐఎఎస్,ఐపిఎస్, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌నూ ప్రతిభ కనబరాలన్నారు. ఏ రంగంలోనైనా ప్రముఖ స్థానంలో ఉండాలన్నారు. కళాశాల ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. అధ్యాపకులు సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతటి ఉన్నత స్థితిలోలో ఉన్నా తల్లిదండ్రుల బాధ్యత మరువరాదన్నారు. అధ్యాపకుడు కోదండపాణి మాట్లాడుతూ డిగ్రీ కాలేజీలో నిర్వహించే క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో ఎంపికయ్యేందుకు బాగా కృషి చేయాలన్నారు క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో మరిన్ని ఉద్యోగాలు సాధించి వేదవ్యాస డిగ్రీ కాలేజీకి జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకురావాని చెప్పారు. మాదాసు మురళీ మాట్లాడుతూ విద్యార్థులు విలువ లతో కూడిన విద్యను అభ్యసించాలని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకొన్నాయి. కార్యక్రమంలో నాగరాజ, యాసిన్, లక్ష్మిరెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.